# దౌర్భాగ్యం

రచయిత్రి
శ్రీమతి సమయమంత్రి రాజ్యలక్ష్మీదేవి

మిళ్లీకంత ముఖం చేసుకుని మెల్లెక్కుతున్నాడానంద రావు

"వస్తున్నారా డాక్టరుగారు" అంది సరళ ఆతృతతో

"డబ్బులేని మన యింటికా డాక్టరుగారు రావడం" అన్నాడు నిరాశతో

"మరి చిట్టిబాబు   "మరి మాటాడలేక పోయింది సరళ దుఃఖంతో

"పోనీ నా మంగళ సూత్రాల్ని

"నాయీ చేతుల్తో కట్టిన ఆ ప్రేమసూత్రాల్ని అబ్బా, వద్దు, ఆ పనికిమాలిన B A, సర్టిఫికెట్టు నిలాపడెయ్యి" అన్నాడు బుజంమీది మాసిన కద్దరు తువ్వాల్తో చెమట వత్తుకుంటూ

"అదెందుకు యిప్పుడు? అమ్మతారా? "అంది భయంతో

"కాదు తాకట్టు" అన్నాడు విసుగుతో

ఈయ్యాలలో చిట్టిబాబు మూలిగాడు ఆనందం ముఖం మీద విషాదరేఖలలుముకున్నాయి మళ్లా గదిలోనుంచి సర్టిఫికెట్టు తెచ్చి భర్తకందించింది సరళ

"మళ్లా ఎంత సేపటికి వస్తారో. చిట్టిబాబుతో నే నొక్కర్తినూ వుండలేను" అంది కన్నీళ్లతో

మూడు నెలలలో ఎంత మార్పు లనకి తాపిల్దారు కూతురైతేనేం, పోలీస్ యినస్పెక్టర్‌కి కోడలైతేనేం నేడు ఎర్రని ఏగానిలేక, కన్నకొడుక్కు మందు యిప్పించలేక కుళ్లిపోతూంది దుఃఖంతో నొసట వ్రాసిన బాధలన్నీ పడాలి. మద్రాసు వచ్చేటప్పుడు వంటెడు నగల్తో, 300 రూపాయల్తో గుమ్మడిపండులాంటి చిట్టిబాబుతో బయల్దేరారు వుద్యోగం లేదు సరిగదా, డబ్బూ, మంగళసూత్రం మినహా నగలూ పూర్తి అయ్యాయి అబ్బ! ఎంత దరిద్రం అనుభవిస్తున్నారు. రానని కూడా చెప్పారు. డబ్బు దొరకిందో లేదో నిజంగా నన్నూ బాబునీ వదలివుండగలరా! పాపం భోజనమైనా చెయ్యలేదు. ఎంత బ్రతుకెంతఅయ్యింది భగవంతుడికి దయలేదు మా మీద చిట్టిబాబుని .

మధ్యాహ్నం పండ్రెండయింది ఎండకు వేడెక్కి కాలిన కొలదీ, సాగుతూన్న తారురోడ్లమీద వట్టిపాదాల్తో నడుస్తూన్న అభాగ్యులలో ఆనందం ఒకడు ఏదో గొణుగుతున్నాడు అప్లికేషన్లు ఒక్కదానికీ జవాబు లేదు. ఖద్దరు కట్టానని ఇంట్లోంచి పొమ్మన్నారు. వుద్యోగం లేదంటున్నారు వుద్యోగం లేక పోయినా సరే! ఈ ఖద్దరే నా ఆస్తి హక్కు స్వతంత్రమే నా జన్మహక్కు. నా బి. ఏ., కన్న కొడుక్కి మందిప్పించ లేక పోయింది తలెత్తి చూచాడు ఎదట మార్వాడీ కొట్టు రంగురంగుల రాళ్లవీ, వట్టివీ నగలు పట్టుకుని, ఆ గడ్డం మనిషి అనుగ్రహం కోసం ఎదురు చూస్తూ పడిగాపులు పడివున్నారు జనం వివిధ వేషాల్తో. నమస్కారం చేసాడు ఆనందం చెమట కాల్వలు తుడుచుకుంటూ, మెల్లెక్కుతూ "Good morning sir! Please wait" అన్నాడు మార్వాడీ పట్టు తలపాగా సవరించుకుంటూ ఆ మార్వాడీ భక్తులలో తానొకడయ్యాడానందం. "ఎంత చదువుకుంటేనేం డాక్టరు శేషయ్యకు జ్ఞానం లేదు, నా దగ్గర డబ్బు గలగలలాడేటప్పుడు ఎంత స్నేహం నటించేవాడు! చిట్టిబాబు నెంత అభిమానించేవాడు. అబ్బా! చివరికెలా తయారయ్యాడు? చిట్టిబాబుకు ప్రాణం మీదికి వచ్చిందన్నా సరే fee అక్కడ పెట్టితేనే కాని రానన్నాడు అంతా డబ్బు స్నేహితులు! వ్రాతమాని

కథానిక

తాకట్టు వస్తువులు పరీక్షిస్తున్నాడు మార్వాడీ మహాశయుడు. Sir! please అనీ అనకముందే wait అన్నాడు మార్వాడీ తన పని మానకుండా తదేక దీక్షతో. "సరళ ఏం చేస్తూందో బాబెలావున్నాడో. నిర్భాగ్యుడి కడుపున

పుట్టాడు! Sir! దయచేసి ” “ఇలారండి! ఏమిటండీ మీ వ్యవహారం ” అన్నాడు మార్వాడీ

“దయచేసి మీరు నాకొక్క వుపకారం చెయ్యాలి భూములూ, నగలూ ఏమీ లేవు కాని నా దగ్గర, నా సర్వస్వం యిదిగో యీనా B A డిగ్రీ ఐదవ సంవత్సరం మొదలుకుని, కష్టపడితే నా కష్టానికీ, నా ప్రతిభకూ మెచ్చుకుని యూనివర్సిటీ వారు ప్రసాదించారీ B A degree ఇదే నా జీవితాధారం నేనే యిది యిదే నేను దీనిని మీ వద్ద వుంచుకుని 30 రూ॥ మీ యిష్టం వచ్చిన వడ్డీ మీద షరతులమీద దయచేయించండి ఇంటి వద్ద చిట్టిబాబు అవసాన దశలో ”

“ అహహ్హా ఏమి వాడివయ్యా ఇందాకటినుంచీ తొందర పెట్టావు యిందుకే నటయ్యా బలే బలే ఎక్కడా చూడలే దీరకం మనిషిని నీ B A degree నాకెందుకు? నాకు అన్నం పెడ్తుందా! దాచు, యిదిగో, భద్రం జల్దీ ” అన్నాడు మార్వాడీ వేళాకోళం వేస్తూ

“అల్లాకాదండీ సార్ దయచూడాలి తమరు.”

“ఎళ్లవయ్యా కాగితం ముక్క పట్టుకొచ్చి కబుర్లు సెప్తుండావ్ వుద్యోగం సేసుకో కూలి సేసుకో ఊ వెళ్లవే. peon, peon ’

ఒక్క వుదుటున ఇవతల పడ్డాడానందం ఖంగారుతో, సర్టీపికెట్టు పుచ్చుకుని బుర్ర తిరిగిపోతూంది, అప్రయత్నంగా అతని కళ్లల్లోంచి అశ్రువులు చేతిలోని డిగ్రీ కాగితం మీద పడ్డాయి, దృష్టికూడా అశ్రువుల ననుకరించింది. ముఖంలోని భావం మారింది చేతిలో కాగితం పక్కలో పాములా కనుపించింది ‘వ్యర్థం అంతావ్యర్థం ఛీ’ కన్నబిడ్డ ప్రాణాలు కాపాడ లేనిది ” అని గట్టిగా అరుస్తూ, పత్రమని ముక్కలు ముక్కలుగా చింపివేశాడు కసితీరింది ముఖంలో పిచ్చి వాలకం ప్రవేశిస్తూంది ఏమి తట్టిందో నడక వేగిరంగా సాగించాడు.

* * * *

ఏదో చెప్పలేని వుత్సాహంతెగువా అతనిలో ప్రవేశించాయి ఎదురుగుండా ఆస్పత్రిలో ఎర్రని అక్షరాలతో Blood bank అని వ్రాసివుంది “అవును నిజమే ఇటువంటిది నా వంటి నిర్భాగ్యులను కాపాడేందుకు ప్రభుత్వం దయతలచి తెరచింది నా మాతృదేశం తన పంటలతో ఇంత బలంగా పెంచిందీ శరీరాన్ని ఈ శరీరంలో ప్రవహిస్తున్న ఈ వేడి రక్తాన్ని అమ్మి నా బిడ్డని రక్షిస్తా ఇదే నా జన్మహక్కు అనుకుంటూ “లోనికి పోవచ్చునా” అని అడిగాడు. వెళ్లవచ్చునన్నాడు గేటుకాపలావాడు ఔన్సు 3 రూ. చొ॥న 10 ఔన్సుల రక్తాన్ని ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు మంచి ఆజానుబాహు మంచి వర్చస్సు, కండలు తిరిగిన శరీరం సౌష్టవం ఆరోగ్యాన్ని సూచించే కండ్లూ మంచి బేరము అనుకున్నాడు డాక్టరు తనలోని ఏదో శక్తి వెళ్లిపోతున్నట్లు అనిపిస్తూంది ఒకచేత్తో జేబులోని మూడు 10 రూ కాగితాలూ గట్టిగా అదిమిపట్టాడు కళ్లు తిరుగుతున్నాయి తల దిమ్ముగావుంది ఏమైనా సరే దృష్టిమాత్రం దిక్సూచికా యంత్రంలోని ముల్లులా సరళ చిట్టిబాబులమీదనే వుంది. పావుగంట తర్వాత ఇంకో కప్పు కాఫీ తాగించి వెళ్లవచ్చునన్నారు బాగా తాగిన వాడిలా తూలుతు నీర్సంగా బయటికివచ్చా డానందం ఎదరిని రిక్షా వెడుతుంది పట్టిది. పిలిచాడు ఆగింది డాక్టరు శేషయ్య యింటికి అన్నాడు ఎక్కుతూ టకటకా వెళుతూంది రిక్షా తనకేమో నీర్సం ఎక్కువౌతుంది కాళ్లు తేలిపోతూన్నాయి ధ్యానం చిట్టిబాబుమీద వుంది తన జన్మసఫలమౌతుందిగదా అని ఆనందిస్తున్నాడు మధ్యమధ్య

డా॥ శేషయ్య యింటి దగ్గరాగింది రిక్షా “దిగండీ, సార్!” అన్నాడు రిక్షావాలా వినుపించలేదానందానికి ‘అయ్యా! దిగండీ సార్’ అని గట్టిగాఅరచాడు. డాక్టర్జీ మీకు కావలసినది తీసుకు వచ్చా మాచిట్టిబాబుని కాపాడండి అంటూ జేబులో నోట్లు డాక్టర్ మీదికి విసిరేసాడు.

ఆనందం డాక్టరుని వెంటబెట్టుకువచ్చాడు, చిట్టిబాబును రక్షించుకోగలననే గంపెడాశతో రక్త విహీనంవల్ల కళ్లు

తిరుగుతున్నాయి కాని ఆ రక్తమే బాబుకి ప్రాణప్రతిష్ట చేస్తుందిగదా అని సంతోషించాడు

"బాబుకి నిద్రపట్టిందా" అని సరళని పలకరించాడు

"మాట్లాడవేం సరళా, డాక్టరుని తీసుకువచ్చాను, నా రక్తాన్ని అమ్మి"

"ఆ మీ రక్తం" అంది సరళ

"దానికేం? బాబుని త్వరగా చూడండి డాక్టరు గారూ!" అని ఒత్తిడిచేసాడు

పక్కనున్న దాసీపిల్ల

"బాబు అయిదునిమిషాల క్రిందటనే చిట్టిబాబు మీకు లేడు" అని ఏడుస్తూ చెప్పింది

ఆనందం మాట్లాడ లేకపోయాడు

కళ్లు తుడుచుకుంటూ దాసీపిల్ల అన్నది "బాబుకి యిల్లావుందని తెలిసి మీరూ వెళ్లిన పదినిమిషాలకి డాక్టరు రాజయ్యరుగారు వచ్చారు బాబుకి రక్తం యింజెక్షను యిస్తే బతుకుతాడు అని రక్తం యింజెక్షను కొనడానికి వూళ్లోకి వెళ్లారు. కానిపాపం ఆయనకు రక్తం దొరక లేదు. బాబుకీ, మనకీ, అదృష్టం లేదు"

"బి యే. డిగ్రీ బాబుని కాపాడ లేక పోయింది నా రక్తమే నా బాబుకు పనికివచ్చిందికాదు నా రక్తానికి ముప్ఫై రూపాయలుకన్నా ఎక్కువ విలువ లేదేమో" అను కుంటూవుంటాడు ఆనందం

